# ముగిసిన అంతర కళాశాలల క్రీడా పోటీలు



**విజేతలతో ఉపకులపతి తదితరులు**

**రాజేంద్రనగర్, న్యూస్‌టుడే :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 6 రోజుల పాటు నిర్వహించిన అంతర కళాశాల క్రీడా సాంస్కృతిక, సాహితీ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ పోటీల్లో పురుషుల విభాగంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఓవరాల్ ఛాంపియన్‌షిప్ దక్కించుకుంది. మహిళల విభాగంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. బాలుర అథ్లెటిక్స్ వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థి అశోక్‌కుమార్ దక్కించుకున్నారు. మహిళల విభాగంలో వ్యక్తిగత అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌ను రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల క్రీడాకారిణి నెహర్‌మనీజ కైవసం చేసుకున్నారు. సాంస్కృతిక సాహితీ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల దక్కించుకుంది. వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం జరిగిన ముగింపు సమావేశానికి ఉపకులపతి డాక్టర్ ప్రవీణ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశార. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధికారులు పాల్గొన్నారు.